నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం అక్టోబర్ 05 . 2024 www.navatelangana.com

కాలువ కట్టకు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ -వేములపల్లి

మండలంలోని సాగర్ ఎడమ కాలువ పై ప్రమాదకరంగా కట్ట కోతకు గురి కావడంతో 'గండి పడిందా పంట పొలాలు గంగపాలు 'అనే ఫోటో కథనం ఇటీవల నవతెలంగాణలో ప్రచురితమైంది. దీంతో ఎన్ఎస్పీ అధికారులు కాలువ కట్టను సందర్శించి కోతకు గురైన గండిని పూడ్చివేసి మరమ్మతులు నిర్వహించారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు,రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

భారీ వర్షానికి నేలకొరిగిన వరిచేలు

నవతెలంగాణ-పెద్దవూర



గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో వరి చేలు నేలకొరిగాయి. తూర్పు పూల గూడెం, చలకుర్తి, పడమటి పూల గూడెం, జయరాం తాండ, పర్వేదుల, పెద్దవూర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పంట పొలాలు నెలకొరిగింది. వర్షాలకు సాగుచేసిన పంటలు దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండలం లోని తూర్పు పూలగూడెం గ్రామంలో రైతు నార్ల శ్రీనివాస్ 06 ఎకరాలో సాగుచేసిన వరిపంట గురువారం సాయిత్రం కురిసిన భారీ వర్షానికి పంట పొలాలు వరిగిపోయి నేలమట్టం మయ్యాయి.వరి పంటను చూపుతున్నరైతు నార్ల శ్రీనివాస్.కోతకు వచ్చిన దశలో వర్షం రావడంతో పూర్తిగా నెలమట్టం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధరలు ఇలా..
పండుగ చేసేదెట్టా..!



- పోటాపోటీగా పెరుగుతున్న బియ్యం, నూనెలు, కూరగాయల ధరలు
- ఫైన్ రకం బియ్యం కిలో రూ.70పైనే..
- ఇప్పటికే రూ.60కి చేరిన ఉల్లి
- ఇంకా దిగిరాని వెల్లుల్లి
- టమాట కిలో రూ.100
- అల్లాడి పోతున్న పేద,మధ్యతరగతి ప్రజలు



జిల్లాలో పండుగల ముందు నిత్యావసరాల ధరలు చుక్కలను తాకుతున్నాయి. రోజురోజుకూ నూనెలు, బియ్యం, కూరగాయల ధరలు పోటాపోటీగా పెరుగుతున్నాయి. రాష్ట్రమంతా ఘనంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ, దసరా సందర్భంగా ధరల పెరుగుదల సామాన్య జనంలో ఆందోళన రేపుతోంది. బియ్యం ధరలు రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంటే.. నూనెలు, కూరగాయల ధరలు గత వారంలోనే ఒక్కసారిగా 20-30 శాతం వరకు పెరగడం ఇబ్బందిగా మారుతోంది. ఇలా పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలను, బ్లాక్ మార్కెటింగ్ ను నియంత్రించడంపైగానీ.. సామాన్యులకు తక్కువ ధరలో సరుకులు అందించడంపైన గానీ ప్రభుత్వం దృష్టిపెట్టడకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

నవతెలంగాణ-పెద్దవూర

. సన్నబియ్యం బంగారమైపోతోంది. పప్పులతో పోటీపడుతూ రేటు పెరుగుతోంది. జైశ్రీరాం, సోనామసూరి, హెచ్ఎంటీ రకాల బియ్యం రేటు కిలో రూ.70కిపైగా పలుకుతోంది. రైతుల నుంచి సన్నరకాల ధాన్యాన్ని క్వింటాలుకూ రూ.2000 నుంచి రూ.2500 కే కొనుగోలు చేస్తున్నారు.బియ్యం మార్కెట్పై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం కూడా దీనికి మరింత ఊతమిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం జైశ్రీరాం రకం రా రైస్ ముడి బియ్యం మార్కెట్లో 26 కిలోల బ్యాగ్ ధర రూ.2,000 వరకు ఉండగా.. స్టీమ్ రైస్ ధర రూ.1,700 వరకు ఉంది. సోనా మసూరి, హెచ్ఎంటీ రకాల ధరలు రూ.1,800కు చేరాయి.

కేంద్రం ప్రకటనతో పెరిగిన వంట నూనెల ధర

వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించటంతో వాటి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దుతిరుగుడు (సన్ఫవర్), సోయాబీన్, రిఫైన్డ్ పామాయిల్, వేరుశనగ నూనెలపై దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచుతున్నట్టు కేంద్రం ఈనెల 14న ఉదయం ప్రకటన చేయగా.. అదే రోజు సాయంత్రానికే నూనెల ధరలు రూ.20కుపైగా పెరిగాయి.ఇటీవలి వరకు లీటర్ రూ.105గా ఉన్న పొద్దుతిరుగుడు నూనె ధర ప్రస్తుతం రూ.130-140కి చేరింది. పామాయిల్ రేటు రూ.95 నుంచి రూ.120 దాటిపోయింది.నిజానికి కొత్తగా దిగుమతి అయ్యే నూనెలపైనే పన్ను కానీ ఇప్పటికే దిగుమతి అయి, నిల్వ ఉన్న స్టాక్పైనా అధిక రేటు వసూలు చేస్తుండటం గమనార్హం. అంతేకాదు ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'విజయ' వంట నూనె ధరలనూ అమాంతం పెంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం 'విజయ' వంట నూనెలను తక్కువ ధరకు అందించే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలేవీ చేపట్టడం లేదని విమర్శలు వన్నాయి.

అందుబాటులో లేని ఉల్లి, వెల్లుల్లి

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఉల్లి, వెల్లుల్లి ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో వెల్లుల్లి కిలో రూ.350 నుంచి రూ.400 వరకు ఉండగా.. ఉల్లి ధర కిలో రూ.60 నుంచి రూ.70 వరకు పలుకుతోంది.దీనితోపాటు వెల్లుల్లి ఇతర రాష్ట్రాల ఎగుమతి చేసుకుంటున్నారు.వాతావరణ పరిస్థితులు కలసి రాక దిగుబడి తగ్గిందని మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. దీనితో వెల్లుల్లి రేటు మరింతగా పెరగొచ్చని అంటున్నాయి. ఉల్లి పంటకు కూడా వర్షాల ఎఫెక్ట్ పడింది. ఇప్పటికే రూ.60 దాటింది. ఇది రూ.100కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పప్పులు, కూరగాయల మోత కూడా..

కందిపప్పు, పెసర, మినుములు, శనగ.. ఇలా పప్పుల ధరలన్నీ పెరిగాయి. కందిపప్పు ధర నాణ్యతను బట్టి కిలో రూ.150 నుంచి రూ.180 వరకు ఉండగా.. పెసర పప్పు రూ.130 నుంచి రూ.150 వరకు ధర పలుకుతుంది.శనగపప్పు ధర గత పదిరోజుల్లోనే రూ.85 నుంచి రూ.105కు పెరిగింది.మినపపప్పు రూ.150పైనే పలుకుతోంది. మరోవైపు కూరగాయల ధరలు కూడా కొండెక్కుతున్నాయి. కిలోకు కాలీఫ్లవర్ రూ.150కిపైగా, పచ్చిమిర్చి,టమాట కిలో80 కిపైగా ఉంది. బీరకాయ, దోసకాయ, పొట్లకాయ, బెండకాయ, వంకాయ ఏది చూసినా కిలో రూ.60 -80 దాటిపోయాయి. చిక్కుడు, బీన్స్ అయితే కిలో రూ.120కి తగ్గడం లేదు.

సర్కారులో స్పందనేదీ?

అడ్డగోలుగా ధరలు పెరిగిపోతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కానరావడం లేదని, పెరుగుతున్న ధరలపై కనీస సమీక్ష కూడా లేకపోవడం ఏమిటని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం కాస్త దృష్టిపెడితే.. ధరలను కాస్తయినా నియంత్రించవచ్చని నిపుణులు చెప్తున్నారు. మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖల ద్వారా నిత్యావసరాలను తక్కువ ధరలతో వినియోగదారులకు అందించవచ్చని వివరిస్తున్నారు.గతంలోనూ ఇలా ధరలు పెరిగినప్పుడు రేషన్దుకాణాలు, రైతుబజార్ల ద్వారా తక్కువ ధరలో ఉల్లిగడ్డలు, ఉప్పు, పప్పులు విక్రయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంచార మార్కెట్లతో కాలనీల్లో కూరగాయలు, ఇతర నిత్యావసరాలను విక్రయిస్తే కొంత మేర ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప పండుగల సమయంలో సామాన్యులు ఇబ్బందులపాలు కావాల్సి వస్తుందని స్పష్టం చేస్తున్నారు.

పండుగ ముందు ధరలు పెరిగాయి
లక్క సుధాకర్ రెడ్డి -బట్టుగూడెం

ఐదు లీటర్ల సన్ఫవర్ ఆయిల్ 15 రోజుల కింద రూ.570 ఉంటే.. ఇప్పుడు రూ.639 తీసుకుంటున్నారు. 15 రోజుల్లోనే 70 రూపాయలు పెరిగింది. దసరా పండుగ ముందు ధరలు పెరిగాయి. ఇంకా పెరుగుతాయని అంటున్నారు. ఇలా పెరుగుకుంటూ పోతే పేద మధ్యతరగతి ప్రజలకు పండుగ పూట పస్తులు తప్పవు.

ధరలు నియంత్రణ చేయాలి: జయమ్మ -పెద్దవూర

వంట నూనె ధరలు ఒక్కసారిగా పెరిగాయి. సన్ ఫ్లవర్ మొన్నటిదాకా 105 వరకు ఉంటే.. ఇప్పుడు 125, 130 రూపాయలకు పెంచారు. పామాయిల్ 90 నుంచి 120కి పెంచి అమ్ముతున్నారు. శనగపప్పు మొన్నటిదాకా కిలో రూ.85 దాకా ఉంటే.. ఇప్పుడు రూ.110 తీసుకుంటున్నారు.కూరగాయల ధరలు అమాంతగా పెరిగాయి. ఏ కూరగాయఅయినా రూ.60 కంటే తక్కువ లేదు. ధరలు నియంత్రణ చేస్తే బాగుంటుంది.

తప్పులకు ఆస్కారం లేకుండా..
ధాన్యం సేకరణ చేపట్టాలి

- ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నూటికి నూరు శాతం వానకాలం ధాన్యం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సినారాయణరెడ్డి ఆదేశించారు. 2024-25 ఖరీఫ్ ధాన్యం సేకరణ పై శుక్రవారం అయన మండల స్థాయి బృందాలతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పోలీస్ అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టుల వద్ద తనకిని కట్టుదిట్టం చేయాలన్నారు. జిల్లాలో దాన్యం తీసుకువెళ్లే వాహనాలకు ప్రత్యేకంగా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఇతర రాష్ట్రాల నుండి ఎట్టి పరిస్థితులలో ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో అమ్మడానికి వీలులేదని, ఈ విషయంపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని పునరుద్ఘాటించారు.ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడం,నల్గొండ జిల్లాలో అత్యధిక సామర్థ్యం ఉన్న రైస్ మిల్లులు ఉండడం,ఎక్కువ సంఖ్యలో మిల్లులు ఉండడం,గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20,000 ఎకరాలు అదనంగా వరి పండించడం జరిగిందని, దీనితో పాటు ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించడం వంటి కారణాలవల్ల ఈ సంవత్సరం రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో అత్యధికంగా వరి పంట మార్కెట్ కు రానుందన్నారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేర్వేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏరోజు కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజే మిల్లులకు పంపించాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రత్యేకంగా కొంటున్నదని, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఏ రకానికి 2320 రూపాయలు సాధారణ రకానికి 2300 రూపాయలు పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రచారం చేయాలన్నారు. ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యంను నియంత్రించేందుకుగాను వాడపల్లి, విజయపురి వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. షిఫ్ట్ పద్ధతిలో పోలీసులను విధులకు నియమిం చడం జరిగిందని, పోలీసు అధికారులు ధాన్యం సేకరణలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో సైతం స్నేహపూర్వకంగా మెలగాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, డిఎస్పీలు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, కొంతమంది ఎంపీడీవోలు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కేంద్రం నుండి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల పరిశీలనను పగడ్బందీగా నిర్వహించాలి :కలెక్టర్

డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను, సిబ్బంది పరిశీలిస్తున్న ధ్రువపత్రాల ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ఎవరైనా అభ్యర్థులు దృవపత్రాల పరిశీలనకు హాజరు కానట్లైతే అలాంటి వారి దరఖాస్తు లోని ఫోన్ నెంబర్ ఆధారంగా సమాచారం తెలుసుకొని నిర్ధారించుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు

అంగన్వాడీలకిచ్చిన హామీలను అమలు చేయాలి

- కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి
- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మాహాసభలో తుమ్మల



నవతెలంగాణ-మిర్యాలగూడ

అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సోమనాథ్ ఫంక్షన్ హాల్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని, కనీస వేతనం 18వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందన్నారు. రిపోర్టుల పేరిట అధికారులు వేధిస్తున్నారని దానిని మానుకోవాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షురాలిగా బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శిగా సైదమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు రాధాబాయి, ప్రమీల, మంతి స్వరాజ్యం, రసీదా,అరుణ, విజయ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మండలంలోని ఆలగడప నుండి ముల్కల కల్వకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి వెంట దట్టంగా ఉన్న చెట్లతో ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతుండడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాకునూరి విజయ్ కుమార్ తన సొంత డబ్బులతో శుక్రవారం రోడ్డు వెంట ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగింప చేశాడు. ఈ రహదారి వెంట జాల్బాయి తండా, రాయినిపాలెం, మొలకల కాలువ గ్రామాలకు నిత్యం ఎంతో మంది ప్రజలు వాహనాలపై వెళుతుండడంతో రోడ్డు వెంట ప్రమాదకరంగా ఉన్న ఈ చెట్లతో అనేకమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విజయ్ కుమార్ తన సొంత డబ్బులతో చెట్లను తొలగించడం పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, పులి లక్ష్మీనారాయణ, చిట్టబోయిన గురవయ్య గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు

- పేదల కడుపు కొడుతున్న రేవంత్ సర్కార్

అంటూ మండిపడుతున్న బాధితులు



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ మున్సిపాలిటీలో హైడ్రా తరహాలో పేదల ఇండ్లను మున్సిపాలిటీ సిబ్బంది గునపాలతో కూల్చి వేస్తున్నారు. నాగార్జున సాగర్ పైలాన్ కు చెందిన ముడావత్ లక్ష్మణ్ ఇంటిపై 20 మంది మున్సిపల్ సిబ్బంది ప్రవేశించి ఇంటిని కూల్చివేసి సాగర్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మున్సిపల్ అధికారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా తమ జాగాలో నిర్మాణం చేపడుతున్న బీదవారికి సంబంధించిన ఇంటిని మున్సిపల్ కమిషనర్ శ్రీను అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఎటువంటి సమాచారం లేకుండా తమ సిబ్బందితో వచ్చి కూల్చివేయడం అమానుషమని మొర పెట్టుకుంటున్న వినడం లేదని ప్రజలు ఆరోపించారు.

తాత్కాలికంగా రైల్వే క్రాసింగ్ మూసివేత

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల నుండి ఉరుమడ్ల , నేరడ గ్రామాలకు వేళ్లే దారిలోని చిట్యాల పట్టణ శివారులోని రైల్వే క్రాసింగ్ రోడ్డును ఈనెల5 నుంచి 7వ తేదీ సాయంత్రం 5గంటల వరకు మూసి వేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల-రామన్నపేట మధ్యలో రైల్వే ట్రాక్ మరమ్మతులను చేపట్టనుండటంతో రైల్వే క్రాసింగ్‌ను మూడు రోజులు పాటు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాల ద్వారా చిట్యాల నుండి ఉరుమడ్ల, నేరడ, తాళ్లవెల్లెంల, ఎలికట్టె గ్రామాల ప్రజలు వెళ్లాలని అధికారులు సూచించారు.

సంక్షిప్త వార్తలు

- **మాడుగులపల్లి :** బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మ కంటి నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ సభ్యత్వ ఇన్‌చార్జ్ పోతెపాక సాంబన్న, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు గుడుగుంట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.
- **వేములపల్లి :** మండలంలోని ఆమనగల్ గ్రామానికి చెందిన నిరుపేద అంధురాలికి అదే గ్రామానికి చెందిన ఎలగపల్లి వెంకటేష్ శుక్రవారం రూ.8వేల విలువగల నిత్యావసర సరుకులను స్థానికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్యాం కుమార్, మెరుగు విక్రమేంద్ కుమార్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ బచ్చు వెంకన్న, రాము, ముత్తయ్య పాల్గొన్నారు.
- వేములపల్లి మండలంలోనిరావులపెంట గ్రామంలో శ్రీ కనకదుర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెండో రోజు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మూడేండ్లుగా కనకదుర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మంగళవారం కుంకుమ పూజ, బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఉంటాయన్నారు.
- **చిట్యాల:** పురపాలిక కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారు పసుపు రంగు వస్త్రంలో గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ పర్యవేక్షణలో అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం ,రుద్రారం లింగస్వామి ,జిట్టా సాయిలు ,వనమా నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.



తాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధవహించాలి

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామాల్లో పారిశుధ్యం, రక్షిత తాగునీరు సరఫరాపై పంచాయతీ కార్యదర్శులలు, ఫీల్డ్ అసిస్టెంట్ల కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఉమాదేవీ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్య దర్శులు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు .వ్యర్థ పదార్థాలు పేరుకు పోకుండా ఎప్పటి కప్పుడు గ్రామాల్లో పారిశుధ్య పనులు, కాలువల్లో మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని ఆదేశించారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా చూడాలని తెలిపారు. గ్రామాల్లో వీధి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను గుర్తింపు, వచ్చే సంవత్సరానికి నర్సరీ ఏర్పాట్లను పరిశీలించాలని కోరారు. వాటర్ ట్యాంక్ ల క్లీనింగ్ చేసి శుభ్రమైన తాగునీళ్లు అందించాలని అన్నారు. గ్రామపంచాయతీ రికార్డులు పగడబందిగా నిర్వహించాలని తెలిపారు.గ్రామములో ఇంటర్నల్ రోడ్లు మరమ్మత్తులు ఇతర అంశములు సమీక్షించాలని తెలిపారు.



ఆయిల్ ఫామ్‌సాగుతో ఎక్కువ లాభాలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ

ఆయిల్ ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడి తో రైతులకు ఎక్కువ లాభాలు వచ్చే అవకాశముందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండ భీమనపల్లి గ్రామ పరిధిలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఉద్యాన శాఖ వారి సహకారంతో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫామ్ రైతుల అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 25 సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిసారించేలా చూడాలని ఉద్యాన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. త్వరలో రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజి ఎంపీపీ జాని యాదవ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, దేవేందర్ నాయక్, డిహెచ్ఎస్ఓ సాయిబాబా, ఏపీ డి శ్రీనివాసులు, డీజీఎం యాదగిరి, సుబ్బారెడ్డి, కిరణ్ ,రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పంపిణీ కోసం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు సర్వే కార్యక్రమం చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గం లోని చందంపేట మండలం పట్టి చందంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను పరిశీలించారు. వన్ స్టేట్ ,వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని సూచించారు. కుటుంబంలో సభ్యులు పెరిగినందున డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, బధ్య నాయక్, మాజి ఎంపీపీ జాని యాదవ్, భరత్, కిన్నెర హరికృష్ణ, వంశీ , డీఎస్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



నవతెలంగాణ-మఠంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినరెండు లక్షల రూపాయలురుణాలు మాఫీ చేయాలని, రైతు భరోసా తక్షణమే ఇయ్యాలని, ఆసరా పింఛను, వృద్దులకు రూ.4వేలు, వికలాంగులకు 6వెలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి, భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శిమాలోతు బాలు నాయక్, శాఘం రెడ్డి జగన్మోహన్ రెడ్డి, సయ్యద్ రస్ మియా, తిరపయ్య,వెంకట్ రెడ్డి, హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి అస్థికలను నదిలో కలిపిన మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-మఠంపల్లి



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తన తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మరణించగా.. అయన అస్థికలను శుక్రవారం మట్టపల్లివద్ద కృష్ణానదిలో కలిపారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సన్నిదిలో తన తండ్రి అస్థికలు కలపడానికి వచ్చామన్నారు. ఈ నెల 10న హైదరాబాదులోని హైటెక్లో జరిగే తన తండ్రి దశ దిన కర్మకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అందరూ రావాలని కోరారు. వేరివెంట తమ్ముడు గౌతమ్ రెడ్డి, పార్టీ నాయకులు భూక్యా మంజు నాయక్, సామల శివారెడ్డి, తన్నీరు మల్లికార్జున రావు, హుజూర్నగర్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, ఈడుపుగంట సుబ్బారావు,దొంగరి వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

- 48 గంటల్లో రైతు ఖాతల్లో జమకు చర్యలు
- సన్న రకం వడ్లకు రూ.500 బోనస్
- సన్న రకం, దొడ్డు రకం వడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు అయిన 48 గంటలలో రైతు ఖాతలో డబ్బులు జమ అయ్యేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో వానాకాలం (2024-25) ధాన్యం కొనుగోళ్లపై జిల్లా లోని వ్యవసాయ అధికారులు, ఐకేపీ, మెప్మా పీఏసీఎస్,డెటా ఎంట్రీ ఆపరేటర్లులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లకు మద్దతు ధర పై రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 63 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 129,మెప్మా ఆధ్వర్యంలో 13 మొత్తం 206 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని ఇంకా ఏమైనా అవసరం అనుకుంటే మరి కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ,మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు,ఏపీఎం, పీఏసీఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సీఈఓ, మెప్మా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కమిటీ ద్వారానే మండలంలో దొడ్డు రకం, సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేయాలో మూడు రోజుల్లో తెలియపర్చాలని అలాగే అక్టోబర్ 15 లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలూ తీసుకోవాలని ఆదేశించారు. జీఓ నెంబర్ 27 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏ రకం వడ్లు సన్న రకానివో , దొడ్డు రకానివో విడుదల చేసారని జిల్లా లో 4,72,934 ఎకరాలలో వరి పంట సేద్యం చేసారని ఏఈఓ లు పంట నమోదు కార్యక్రమం ద్వారా 3,79,746 ఎకరాలలో సన్న రకం వడ్లు, 93,188 ఎకరాలలో దొడ్డు రకం వడ్లు పండిస్తున్నారని నమోదు చేయటం జరిగిందని, ఏ ఈ ఓ ల ద్వారా రైతులు తెచ్చే ధాన్యం తో సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు సన్న రకం వడ్ల లో తాలు లేకుండా, తేమ శాతం 14 ఉండేవిధంగా చూసుకొని వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరపై బోనస్ రూ. 500 పొందాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నా, కొత్త కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నా మండల స్థాయి కమిటీ ద్వారా జిల్లా అధికారులకి తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. . ఐకేపీ కేంద్రాలలో మహిళలు మాత్రమే కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని వారి భర్తలు ఎవరైనా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డీఆర్డీఏ పీడీ వివి.అప్పారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వరరావు, సివిల్ సప్లై డీఎంటీఎస్ ప్రసాద్ , జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,ఎ ఓ లు, పీఏసీఎస్ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల విధానం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం ఫెడరల్ విధానానికి విరుద్ధమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్ నగర్ సీపీఐ(ఎం) శాఖ మహాసభకు హాజరై మాట్లాడారు. 2029 నుంచి ఒకే దేశం ఓకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలీ ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తు వస్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న రుణమాఫీ నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఇందిరమ్మ పథకం కిందఇల్లు నిర్మిస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పారు తప్ప ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించలేదన్నారు. ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు వెంటనే పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నాగార్జునపు పాపాచారి ఆవిష్కరించారు. ఈ మహాసభకు దాసరి శ్రీనివాస్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టు కొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు నారదస్ శ్రీనివాస్, నక్క గోపి, చెంచయ్య, రంగమ్మ ,బాజీ, డీ సాయికుమార్, రమేష్, వెంకటేష్, బూబమ్మ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్

- రూ.30 కోట్లతో నిర్మించినా ప్రారంభం కాని వైనం
- రోడ్లపైనే కూరగాయల వ్యాపారం
- నిస్సహాయతలో ప్రజలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

30 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అలంకార ప్రాయంగా నిలిచింది. జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్లో నిర్మించిన మోడ్రన్ మార్కెట్ను గత సంవత్సరం ఆగస్టులో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అట్టహాసంగా ప్రారంభించిన విషయం తెల్సిందే. కొన్నేండ్లుగా మార్కెట్ రోడ్డు లోని కిషన్‌గంజులో ఉన్న రోడ్ల పై కూరగాయల వ్యాపారం చేసే వారి కోసం ఆనాడు ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పాత వ్యవసాయ మార్కెట్ లో 30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మింపజేశారు. ఈ నేపథ్యంలో ఆసియా ఖండం లోనే అతి పెద్ద ఇంటిగ్రేడ్ మార్కెట్ గా ఉన్న పట్టణంగా సూర్యాపేట పేరుగాంచింది. ప్రధానంగా ఇందుకు గాను వ్యవసాయ మార్కెట్ కమిటీ లోను నిధులు రూ 10కోట్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.9 కోట్లా 55 లక్షలతో ఇంటిగ్రేడ్ వేజ్ నాన్ వేజ్ మార్కెట్ (సమీకృత కూరగాయల మార్కెట్) ను నిర్మాణం చేపట్టగా మున్సిపాల్టీ నుండీ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ .4.50 కొట్లు ,రూ 2.70 కోట్లు పట్టణ ప్రగతీ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ 3.18 కోట్లతొ బీసీడీ బ్లాకులూ, ఫ్లవర్ ,అడ్మినిస్ట్రేషన్ బ్లాక్,డ్రై ఫ్రూట్ బ్లాక్ షాపులను నిర్మించారు. అదేవిధంగా వ్యాపారుల సౌకర్యార్థం లోపల గ్రానెట్ , స్టీల్ టేబుల్స్, ఫ్యాన్లూ ఏర్పాటుకు 40 లక్షలు వెచ్చించారు.దీంతో మొత్తం నిధులు రూ 30.33 కోట్లతో నిర్మాణంపూర్తి చేసి శాశన సభ ఎన్నికల ముందు అప్పటి ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్ రావు తో ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రాంభింపజేశారు.ఎంతో ఆకర్షణీయమైన నిర్మాణం, ఆధునిక సదుపాయాలతో నిర్మించిప్పటికీ, అది వాణిజ్య ప్రాయంగా పూర్తిగా కార్యసాధకంగా మారలేక పోయింది. నిర్మాణంలో ఖర్చు చేసిన భారీ మొత్తం, ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం, అలాగే అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడంతో మార్కెట్ భవిష్యత్ పై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

అలంకార ప్రాయంగానే మార్కెట్ వాణిజ్య కార్యకలాపాలకు దూరం....

అధునాతన సౌకర్యాలతో కూడిన ఈ మార్కెట్ నిర్మాణం చేసినప్పటికీ, ప్రస్తుతానికి అది కేవలం అలంకార ప్రాయంగానే మిగిలిపోతుంది. వ్యాపారులు, కూరగాయల దుకాణదారులు, ఇతర వ్యాపారులు అందులో తమ వ్యాపారాలు సాగించడానికి ఆసక్తి చూపడం లేదు. నిర్మాణంలో ఉపయోగించిన అత్యంత ఆధునికత వ్యాపార అవసరాలకు అనుకూలంగా లేకపోవడం ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది.వ్యాపారులకు ఆకర్షణల లోపంతో మార్కెట్‌కి వ్యాపారులు అడుగుపెట్టని పరిస్థితి నెలకొంది. ముందు వరసలో ఉన్న వారికీ వ్యాపారం జరగటం లేదని భరించలేని ఉక్కపోత, లైటింగ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పాటు రిసౌండ్ తదితర కారణాలను వ్యాపారులు చెబుతున్నారు. దీంతో కూరగాయల వ్యాపారాలు రొడ్ల మీదనే చేసుకుంటున్నారు.ప్రధానంగా మార్కెట్ లో ఆకర్షణలు తగిన విధంగా ప్రణాళిక చేయబడకపోవడం కూడా వ్యాపారులకు ఆసక్తి లేనట్టుకనిపిస్తోంది.

రోడ్లపైనే కూరగాయల వ్యాపారం, నిస్సహాయతలో ప్రజలు...

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి ఉన్నంతా ప్రజలకు సరైన రీతిలో ఉపయోగపడడం లేదని, వ్యాపారులు ఇంకా రోడ్లపైనే కూరగాయల వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడం కొనసాగిస్తున్నారు. రోడ్లపై ఈ విధమైన అడ్డదిడ్డంగా ఉన్న వ్యాపారం వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులను కలిగిస్తోంది.రోడ్లపై కూరగాయల వ్యాపారాల వల్ల మార్కెట్, పాత బస్టాండ్, శంకర్ విలాస్ సెంటర్, వేంకటేశ్వర దేవాలయం తదితర రహదారుల పై ట్రాఫిక్ సటమస్యలు, ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కూరగాయల వ్యాపారుల కోసం సదుపాయాలతో నిర్మించిన ఈ మార్కెట్ ఎప్పుడు ప్రజలకు అందుబాటులోకి వస్తుందనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా నిలిచింది. వ్యాపారులు ఇంకా రోడ్లపై తమ వ్యాపారాలు కొనసాగిస్తూ, ఉన్న అనుకూలతలను ఉపయోగించుకోక పోవడం ద్వారా ఈ ప్రాజెక్ట్ అర్ధాంతరంగా నిలిచిపోయినట్టే కనిపిస్తోంది.

కద్దడి చేయని మున్సిపల్,మార్కెట్ శాఖలు

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరిగాక కూడా, మున్సిపల్,మార్కెట్ శాఖలు కూరగాయల వ్యాపారాలను నియంత్రించడంలో విఫలమవడం గమనించవచ్చు. వ్యాపారులను క్రమబద్ధీకరించి, కొత్తగా నిర్మించిన మార్కెట్‌లో వారిని ఉంచేందుకు చర్యలు తీసుకోకపోవడం తో ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు ఇబ్బందులు పెరగడానికి దారితీస్తోంది. ప్రభుత్వం 30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఆహ్లాదకరమైన గాలంలోనే ఉండిపోయింది. మున్సిపల్ శాఖలు మరియు అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం, ఈ ప్రాజెక్టు లక్ష్యం తీరకుండా నిలిచిపోవడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. వ్యాపారుల ఆసక్తి తగ్గిపోవడం, ప్రజలు ఉపయోగించటానికి సానుకూలంగా స్పందించకపోవడం వంటి పరిస్థితులు మార్కెట్‌ను నిలకడగా లేకుండా చేశాయి.

కలెక్టర్ దృష్టి పెట్టండి...

కోట్లతో నిర్మాణం చేసిన భవనం శిథిలావస్తకు చేరే ప్రమాదం ఉంది. ప్రభుత్వం మారడంతో పాటు జీల్లా ,మార్కెట్ , మున్సిపల్ అధికారులు కొత్తగా రావడంతో ఈ భవనాన్ని ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులలో వారు సతమతమవుతున్నారు.మార్కెట్ భవనం పై ప్రస్తుత మార్కెట్ అధికారులకు పూర్తిఅవగాహన లేక పోవడంతో భవనాన్ని మున్సిపాలిటీ వారికీ నిర్వహణా బాధ్యత అప్పచెప్పాలని అప్పటి కలెక్టర్ వెంకట్రావు ప్రభుత్వానికి లేఖ రాశారు.కానీ ఆనాడు వారి నుండి ఎలాంటి అనుమతి రాలేదు.దీంతో మార్కెట్ వారూ తీసుకున్న లోనుకు ఇన్‌స్టాల్ మెంట్ చెల్లించే గడువు దగ్గర పడుతుండటంతో అధికారులు ఎలా చెల్లించాలా అని అయోమయానికి గురవుతున్నారు. కోట్లతో నిర్మించిన మోడ్రన్ మార్కెట్ భవనాన్ని జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ పరిశీలన చేసి మార్కెటింగ్ శాఖా ఇంజనీర్లు,సెక్రెటరి ,మున్సిపల్ అధికారులు ,వ్యాపారులతో రివ్యూ సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కాగా ప్రజలు, వ్యాపారులు ఈ పరిస్థితికి సరైన పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. కలెక్టర్ ఈ పరిస్థితిని వెంటనే పరిష్కరించి, 30 కోట్లతో నిర్మించిన ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు వాణిజ్య సజీవత కల్పించాల్సిన అవసరం ఉంది.వీలైనంత తొందరగా మార్కెట్ శాఖా ఆధ్వర్యంలో వాడుకలోకి తెవాలని పలువురు కోరుతున్నారు.

కొండా సురేఖ మానసిక స్థితి పై అనుమానాలు



- మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

నవతెలంగాణ-సూర్యాపేట

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితి పై అనుమానాలొచ్చేలా ఉన్నాయని మాజీమంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. స్థాయిలేని వారికి మంత్రి పదవి రావడంతో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.సురేఖ మాటలు సొంత పార్టీ నాయకులు సైతం సిగ్గుపడేలా ఉన్నాయని పేర్కొన్నారు. మూసీ కాదు ముందు మీ బుర్రలు ప్రక్షాళన చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ పాలన అగమ్యగోచరంగా ఉందన్నారు. 2014కు ముందు తరువాత జరిగిన అభివృద్ధి అందరికీ తెలిసిందన్నారు. మూసీ దుస్థితికి కాంగ్రెస్ కారణం కాదా ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమింది కేసీఆరా కాంగ్రెస్సా అని ఆయన ప్రశ్నించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో మంచినీళ్ల తెచ్చిందేవరన్నారు. మాట్లాడే ముందు మంత్రులు సోయితో ఆలోచించి మాట్లాడాలని పేర్కొన్నారు.మంత్రుల స్థాయిలో ఉండి దిగజారుడు మాటలు, ఎవరో చెప్పినవి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. హామీలు విఫలమై హైడ్రా, హైడ్రా విఫలమై సినీ తారల అంశం తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు.రేవంత్ డైవర్షన్ రాజకీయాలతో కుటుంబాలు నాశనం అయ్యేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మూసీ ప్రక్షాళనకు అడ్డుకుంటే ఉద్యమం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చేసిన కామెంట్స్ చూస్తే ఆయన మానసిక స్థితి సరిగ్గాలేనట్లు కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హయాంలో మూసీ స్థితి పై చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు.నేటి మూసీ దుస్థితికి కాంగ్రెస్సే కారణం అన్నారు.మూసీ ప్రక్షాళన కాదని సీఎం, మంత్రుల బుర్రలు ప్రక్షాళన చేయాలన్నారు. మూసీ మురికి కన్నా ఎక్కువ కలుషితమైన కాంగ్రెస్ ఆలోచనల సుందరీకరణ జరగాలని డిమాండ్ చేశారు.

అధికార, ప్రతిపక్ష నాయకులు హుందాతనంగా వ్యవహరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు హుందాతనంగా వ్యవహరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన చివ్వెంల గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఒకరిపై ఒకరు అసభ్య పదజాలం వాడడం చూస్తుంటే రాజకీయాల్లో నైతిక విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయన్నారు. బూతులు మాట్లాడుతూ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. హైడ్రా పేరుతో జరుగుతున్న రాజకీయాలు చూస్తుంటే ప్రజలకు మేలు జరిగేది పోయి రాజకీయ ప్రయోజనం ఆశించినట్లుగా అధికార ప్రతిపక్ష తీరు కనపడుతుందన్నారు. బడా బాబులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను ఏ పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం వదిలి వెయ్యకూడదని అదే సందర్భంలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్న ఇండ్లకు పునర్ నివాసం కల్పించిన తర్వాతనే గుడిసెలను తొలగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ పార్టీ గ్రామ కార్యదర్శిగా బొప్పని సులేమాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఇట్టమల్ల స్టాలిన్, సీనియర్ నాయకులు ఇట్ట మల్ల ఏసోబు, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్, నాయకులు అమ్మయ్య నారాయణ, నవీన్, ఏసు, లింగయ్య, వరుణ్, అన్నపూర్ణ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

'ఆయిల్ ఫామ్ రైతులు జాగ్రత్తలు పాటించాలి'



నవతెలంగాణ-నాగారం

ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశ లోనే జాగ్రతలు పాటించినట్లు అయితే మంచి దిగుబడి సాధించ వచ్చు అని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే దీర్ఘ కాలం పాటు మంచి దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల సాగు కూ ప్రోత్సాహం అందిస్తున్నామని రైతులు రాయితిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని ప్రమిత, పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ సూపర్ వైజర్ రంగు. ముత్యంరాజు, ఫిన్లోటక్స్ డి సి ఓ అనిల్, రైతులు కాడారి నర్సింహా రెడ్డి, నరేష్, జగదీష్, సైదులు, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల శ్రీ విజయదుర్గ దేవి ఆలయం, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయాలలో దసరా వేడుకల సందర్భంగా శ్రీ దుర్గా శరన్నవరాత్రీ ఉత్సవాలలో శుక్రవారం శ్రీ గాయత్రి దేవి అలంకరణతో దర్శనమిచ్చారు. వేద పండితులు ములుగు శ్రీనివాసచార్యులు, శివయ్య శాస్త్రి త్రికాల పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, నాగండ్ల శ్రీధర్, ఆకారపు వెంకటేశ్వర్లు, సూరిబాబు, కోనతం కృష్ణారెడ్డి, రావులపల్లి ప్రసాద్ యామిని వీరయ్య, కట్ట గణేష్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోతే : గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గెలిచిన బొడ్డు రవి మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన వార్డు నెంబర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూట్లోకి చేరారు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీను పార్టీ నాయకులు తాటికొండ సోమిరెడ్డి బట్టి పెళ్లి సైదులు కోల లింగయ్య కోల సతీష్ కే ఉపేందర్ కోలా రవి బొడ్డు వెంకన్న కొమరగిరి లింగాచారి వనం నరసింహారావు పాల్గొన్నారు.

చిలుకూరు: నేడు సీపీఐ(ఎం) చిలుకూరు మండల కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు చిలుకూరు మండల కమిటీ సమావేశం కొండాపురంలో జరుగుతున్నందున సమావేశానికి పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ నెల 10న మండలంలోని మాధవ గూడెం గ్రామంలో జరిగే కార్యక్రమాన్ని అనుసరించి విధి విధానాలు రూపొందించట చర్చ జరుగుతున్నందున ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అతని వెంట మండల కార్యదర్శి నాగాటి రాములు, సీపీఐ(ఎం) కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నోముల యాకూబ్, మంగాదుడ్ల శివ, కర్నాటి సతీష్, బోబలి కిరణ్, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలోని దుర్గామహేశ్వర దేవస్థానంలోని ఉత్సవ విగ్రహాలకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగరి సైదులు, మాజీ జెడ్పీటీసీ కోటేశ్వరరావు, సోమేశ్వరరావు, బోలిశెట్టి సైదులు, పబ్బతి శంకరమ్మ, మల్లేపల్లి లింగమ్మ, బోలిశెట్టి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలి

- డీఎస్పీ యం శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాము



నవతెలంగాణ-కోదాడటౌన్

ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలని డీఎస్పీ యం శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాము సూచించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆటో డ్రైవర్లకు ఆర్టీఓ జిలానీ, ట్రాఫిక్ ఎస్ఐ వి.మల్లేశం ఆధ్వర్యంలో పట్టణ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ రాము మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, పాటించాలని ప్రజలు ఇబ్బంది పడే విధంగా వాహనాన్ని నడపకూడదని మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీఓ జిలానీ మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుంది. ట్రాఫిక్ ఎస్సై వి మల్లేశం మాట్లాడుతూ విద్యార్థినులను తీసుకెళ్లే వారు సురక్షితంగా గమ్యానికి చేర్చాలన్నారు. కాలం చెల్లిన ఆటోలను రోడ్లపైకి తీసుకురావొద్దన్నారు. వాతావరణ కాలుష్యం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రమేష్, కానిస్టేబుల్ భద్రాచలం సుధాకర్, ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ నాగార్జున, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వరిలో డ్రమ్ సీడర్ పద్ధతులపై సర్వే

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వరిలో డ్రమ్‌సీడర్‌తో, వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవికే శాస్త్రవేత్తలు డి నరేష్, ఎ కిరణ్ తెలిపారు. మండలంలోని దుపహాడ్, లింగాల గ్రామలలో శుక్రవారం ఐసిఏఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యంలో ఎస్బిఐ సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగుపై చేసే రైతులకు బెంచ్ మార్క్ సర్వే నిర్వహించారు. బెంచ్ మార్క్ సర్వేలో భాగంగా రైతుల నుండి డ్రం సీడెర్ సాగు చేసేనేల రకాలు, విత్తన రకాలు, ఎంత మొతదూలో ఎరువులు వాడారో, చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు సంతోష్, శ్రీకాంత్, అజయ్, రైతులు దొంగరి అరవింద్, శంకర్, ముదిగొండ వీరయ్య, బిట్టు వెంకన్న, గుండు శ్రీనివాస్, కొప్పోలు రంగమ్మ గోపగాని మంగమ్మ, ముదిగొండ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజూ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హైదరాబాదులో ఖలీల్ అనే న్యాయవాది తో పాటు దేశవ్యాప్తంగా ఏదో ఒకచోట న్యాయవాదులపై భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల కు రక్షణ చట్టం రూపొందించి అమలు పరచాలన్నారు లేనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు తమ డిమాండ్ల సాధనకు ఉద్యమించనున్నట్లు తెలియజేశారు. అనంతను రెండవ జిల్లా అదనపు న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లకు వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు ఉప్పాల గోపాలకృష్ణమూర్తి, ఎం యాదగిరి, ఉదారి యాదగిరి, పెడమర్తి చంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, శ్రీను నాయక్ ఆర్ వెంకటేష్ గొట్టే ప్రశాంత్ ఎం నాగేశ్వరరావు మంత్రి ప్రగాఢ నరసింహారావు పెండె సాయిరాం పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-మద్దిరాల

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరన్న తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ముకుందాపురం గ్రామానికి చెందిన దూడడపాక నాగయ్య తన ట్రాక్టర్ తో పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా మద్దిరాల క్రాస్ రోడ్డు సమీపం లో పట్టుకుకొని కేసు నమోదు చేశారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్ సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | అక్టోబర్ 05, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఉపాధ్యాయ ఎంపిక వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే కోరారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన డియస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన తీరును కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియకి సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలన్నారు. మొత్తం 629 మంది అభ్యర్థులకు గాను శుక్రవారానికి 473 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి అయిందని, ఇంకా ధ్రువ పత్రాల పరిశీలనకు రాకుండా ఉన్న అభ్యర్థులు రేపు ఒక్క రోజు సమయం ఉన్నందున ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రసన్న రత్నాకర్ బాబురావు 21వ వర్ధంతి

నవతెలంగాణ-రామన్నపేట



ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ వేమవరం ప్రసన్న రత్నాకర్ బాబురావు 21వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని జనంపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న రత్నాకర్ బాబురావు దంపతుల విగ్రహానికి వారి కుమారుడు మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచులు సంగిశెట్టి సుదర్శన్, పోషబోయిన మల్లేశం, రేఖ యాదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ నక్క యాదయ్యలు మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో నాయకులు బండ రంగారెడ్డి, చలమల్ల లింగారెడ్డి, పబ్బు వెంకటేశం, వంగాల యాదయ్య, వంగాల ఉపేందర్, రేఖ సైదులు, నల్ల సైదులు, కన్నెబోయిన రవి, బైరు హరికృష్ణ, ఆగు శ్రీశైలం, వంగాల శంకర్, సంగిశెట్టి వెంకటేశం ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడితేనే అభివృద్ధి సాధ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-అడ్డగూడూరు



గత పాలకుల నిర్లక్ష్యంతోనే అడ్డగూడూర్ మండలం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని మండలంలోని ప్రజా సమస్యలపై పోరాడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మూడో మహాసభను పార్టీ నాయకులు నరసయ్య అధ్యక్షతన నిర్వహించగా.. ఈ మహాసభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు హాజరై మాట్లాడారు. అడ్డగూడూరు మండలానికి బూనాది గాని కాలువ తీసుకొస్తామని గత 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు మాయ మాటలు చెబుతున్నారే తప్ప నేటి వరకు బూనాది గాని కాలువ పట్టించుకునే పరిస్థితి లేదని ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలన్నా ప్రాంతంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా అది కమ్యూనిస్టులతోటే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ చేస్తామని నేటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని మండిపడ్డారు. పంట సాయం విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం రెండవసారి మండల నూతన కార్యదర్శిగా బుర్రు అనిల్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుర్రుఅనిల్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి, మండలంలోని ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి మల్లయ్య, వల్లంబట్ల శ్రీనివాసరావు, మాదాను థామస్, శ్రీరామ్ శ్రీను, సిపిఎం పార్టీ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-రాజపేట



ఉపాధి హామీ పనుల నిర్వహణ, నర్సరీ నిర్వహణ సోషల్ ఆడిట్ విషయాలపై యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి పైన జాతీయ ఉపాధి గ్రామీణ అభివృద్ధి పథకం పైన పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిఓ కిషన్, ఈసీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీలో డిజిటల్ సర్వే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక అర్బన్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన డిజిటల్ సర్వే శుక్రవారం ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు. తహసీల్దార్, అధికారులు ఇంటిటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాజీయ జహంగీర్ రహమాన్, శ్రీ కాంత్ పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన



జిమ్ సెంటర్ ను, నందిని చికెన్ సెంటర్‌ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్ ,మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి రామస్వామి, శ్రీహరి నాయక్, రాజునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బోర్ర కృష్ణ నరసింహ నాయక్,లక్ష్మణ్ నాయక్, ఈశ్వర్ గుండు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భువనగిరి కలెక్టరేట్ :నేడు (అక్టోబర్ 5న) అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టీచర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ టీ-2024తో సత్కరించనున్నట్లు శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కమల మనోహర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాంస్కృతిక, క్రీడా రంగాల ఉపాధ్యాయులు కూడా అర్హులని, నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 5 అని, ఉపాధ్యాయులు బోధిస్తున్న ఫొటోతో పాటూ పూర్తి వివరాలను పంపాలని, పూర్తి వివరాలకు 9392937486 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రాజపేట : మండల కేంద్రంలోని వివేకానంద స్వామి పొట్టి శ్రీరాములు విగ్రహాల చౌరస్తా వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శరన్నవరాత్రి ఉత్సవాల దుర్గామాత శుక్రవారం శ్రీ గాయత్రీ మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రాక్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పూజారి చలివేదుల రాజేశ్వర్ శర్మ అమ్మవారి అలంకార విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు.

భువనగిరి: అక్టోబర్‌లో జరుగు సదరం క్యాంపులకు ఈనెల 7న రెన్యూవల్ కొరకు స్లాట్ బుక్ చేసుకొనే వారికి అవకాశాలు కల్పించారు. స్లాట్ బుకింగ్ మేరకు వివిధ తేదీలలో క్యాంపుకు హాజరు కాగలరని మెసేజ్ వచ్చినట్లైతే సంబందిత క్యాంపునకు తప్పక హాజరు కాగలరు. హాజరు అయిన వారికి సంబందిత డాక్టర్లచే పరీక్షలు నిర్వహించబడును. అర్హత ఉన్న వారు మాత్రమే మీసేవా కేంద్రములో బుక్ చేసుకొని మెసేజ్ వచ్చిన వారు మాత్రమే ఏరియా హాస్పటల్, భువనగిరికి ధృవీకరణ పత్రాలతో అనగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్, డాక్టర్ రిపోర్టులు, తీసుకొని సదరం క్యాంపునకు హాజరు కావలెనని కోరారు. ఒక వేళ అత్యవసర పరిస్థితులలో డాక్టర్ అందుబాటులో లేని యెడల ఆరోజు జరిగే సదరం క్యాంపు రద్దు చేయబడును.

రాజాపేట: మండలంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో భాగంగా మూడోరోజు రాజాపేట కుర్రారం, బూరుగుపల్లి, పారుపల్లి, సోమారం తదితర గ్రామాల్లో శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మ కార్యక్రమాన్ని మహిళలు జరుపుకున్నారు. బంధువులు ఆప్తులు మూడో రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆర్యవైశ్య మహిళలు ముద్దపప్పు బతుకమ్మ పూజలు చేశారు. అనంతరం సమీప నీటి తోటిలో నిమజ్జనం చేశారు. ప్రసాదాల పంపిణీ చేశారు.

రాజాపేట: మండలంలోని చిన్న మేడారంకు జల గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచి గంధమల్ల నర్సింలు 5 ఫోకస్ లైట్ లను శుక్రవారం అందజేశారు. చిన్న మేడారం ఆలయ సహాయక పూజారి చింతల అంజయ్యకు అట్టిలైట్ లను గంధమల్ల నర్సింలు అందజేయగా కృతజ్ఞతలు చెప్పారు. గతంలో కూడా చిన్న మేడారంకు పలు వస్తువులను దాతృత్వం చేసి సహకరించినట్లు ఆయన చెప్పారు.

ఆలేరు టౌన్: మండలం కొలనుపాక గ్రామం నుండి ఆలేరు పట్టణానికి అక్రమంగా అనుమతులు లేకుండా ట్రాలీ ఆటోలో ఇసుక తరలిస్తుండగా స్థానిక పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కావడి ఉదయ్ కొలను పాక ట్రాలీ ఆటోలో ఇసుక తరలిస్తుండగా పోలీస్‌లు పట్టుకొని స్టేషన్‌కు తరలించి సిజ్ చేసినట్లు చెప్పారు. కేస్ నమోదు చేసుకొని, మైనింగ్ అధికారులకు అప్ప చెప్పినట్లు ఎస్సై రజనీకర్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, భువనగిరి న్యాయవాదుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్ వైద్యశాల సహకారంతో భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య, ఆరోగ్య శిభిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీ ఎ. జయరాజు ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా మొత్తంగా 134 మంది ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వైద్యుడు దేవుడితో సమానమని, నేటి సమాజంలో మనుషులు సరైన ఆహార నియమం లేక, పని వత్తిడి, వ్యాయామం లేక తన శరీర ప్రవృత్తిని అర్థం చేసుకోలేక నానా రుగ్మతలకు లోనవుతున్నాడన్నారు. న్యాయ సేవ అధికార చట్టం లక్ష్యాలలో ప్రతీ ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందాలని దీనికై ప్రతీ నెల కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని దీనిలో భాగంగా ఈరోజు ఈ వైద్య, ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్ మరియు ఎయిమ్స్ ఆసుపత్రి స్టాండింగ్ కౌన్సిల్ వేముల అశోక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరాల ద్వారా వైద్య సేవలే కాకుండా ఆరోగ్యంపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ శిభిరం ద్వారా అందరితో పాటు కక్షిదారులు కూడా ఉచితంగా వైద్య సేవలు పొందారని ఇట్టి శిభిరాన్ని ఏర్పాటు చేసిన ఎయిమ్స్ వైద్యశాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎయిమ్స్ డాక్టర్లు వాహిణి, చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, కమ్యూనిటీ కేంద్రాలలో సంస్థ అధికారుల సూచనల మేరకు తమ సంస్థ ద్వారా ఎన్నో వైద్య సేవలు ఇట్టి శిభీరాల ద్వారా అందచేస్తున్నామని, నేటి శిభిరంలో మొత్తంగా 20 మంది వైద్య బృందం సేవలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జ్ కార్యదర్శి వి మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, ఎయిమ్స్ వైద్య బృందం, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. జయ, ముఖ్యకార్యదర్శి కె. కృష్ణ, ట్రెసరర్ జె. శివకిరణ్, న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

రైళ్లను నిలపాలని స్టేషన్ మాస్టర్‌కు వినతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులో నియోజకవర్గ కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లని నిలపాలని కోరుతూ.. మండల కేంద్రంలో శుక్రవారం రైల్వే స్టేషన్ మాస్టర్ వికాస్‌కుమార్‌కి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత నెల 23 నుండి సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్ల మధ్య రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా, కాకతీయ ఎక్స్‌ప్రెస్, గోల్కొండ ఎక్స్‌ప్రెస్, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, సిర్పూర్ కాగజ్నగర్ ఎక్స్‌ప్రెస్ ,పుష్పుల్ రైళ్లను రద్దు చేయడం కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దసరా, దీపావళి పండుగలు ఉన్న సందర్భంగా సామాన్య ప్రజలు ప్రయాణించడానికి రైలు సౌకర్యం లేకుండా పోయిందన్నారు. సికింద్రాబాద్ విజయవాడ సెక్షన్‌లో సంపన్న వర్గాల ప్రజలు ఉపయోగించే శాతవాహన ఎక్స్‌ప్రెస్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుచున్నారని, సామాన్య ప్రజలు ఉపయోగించే మధ్యతరగతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయడం, రైల్వే అధికారుల పక్షపాత వైఖరి అని చెప్పారు. రైల్వే అధికారుల నిర్ణయాన్ని అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. రైల్వే అధికారులు స్పందించి, ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే రద్దు అయిన పలు రైళ్లను యధా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి సలీం, నంద గంగేష్, వర్ధమాను నరేందర్, బాంబే రవి, పంగ రవి ,మోడిగాడి అశోక్, రచ్చ రామ్ నరసయ్య ,బేతి కృష్ణ హరి ,సముద్రాల సత్యం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ్తాయని చౌటుప్పల్ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానానికి ఎదురుగా ఉన్న హెచ్ఎండీఏ వెంచర్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించిన ప్రొప్రైటర్ చెరుకు రాకేశ్‌గౌడ్‌ను అభినందించారు. క్రీడలతో శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడ్తాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారిన పడే అవకాశముంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతి రోజూ కొంత సమయాన్ని వ్యాయమం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, చెరుకు వెంకటేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, అంతటి బాలరాజుగౌడ్, గోశిక కరుణాకర్, జొర్రిగల జ్ఞానేశ్వర్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, తులసీరామ్, ఎర్రసాని సతీశ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే కూలిరేట్ల పెంపు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవ తెలంగాణ-భువనగిరి



ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరిగాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శుక్రవారం హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెరిగిన సందర్భంగా సివిల్ సప్లయి గోడౌన్ వద్ద హమాలీలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి వెళ్లిన సందర్భంగా గురువారం తెలంగాణ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ డిఎస్ చౌహాన్, జిఎంపిడిఎస్ అలివేలుమంగ, మార్కెటింగ్ జిఎం భాస్కర్, ప్రొక్యూర్‌మెంట్ జిఎం నాగేష్‌రాజ్, ఫైనాన్స్ జిఎం సరితలతో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజ్ మరియు ఇతర నాయకులతో చర్చలు జరిపారు. హమాలీ కార్మిక సంఘాల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించటంతో చర్చలు సఫలం అయ్యాయని ఇమ్రాన్ తెలిపారు. సివిల్ సప్లయ్ హమాలీలకు క్వింటాలు ఎగుమతి, దిగుమతికి హమాలీ రేట్లు రూ.26 నుండి రూ.29కి, స్వీట్‌కు రూ.800ల నుండి 900లకు పెంచారని, దసరాకు చెల్లించే బోనస్ రూ.6500ల నుండి రూ.7,500లకు పెంచి, పండుగ సందర్భంగా ఇచ్చే 2 జతల యూనిఫాం, కుట్టుకూలి రూ.1300ల నుండి రూ.1600లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలు మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు పాపగళ్ళ శంకరయ్య, గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, వల్లస్ నర్సింహా, పిన్నం జగన్, బొజ్జ గణేష్, కిష్టయ్య ఇటుకల వెంకటేష్, స్వామి, నర్సింహా, కృష్ణ, మైసయ్య, మల్లేష్, స్వామి, మంగ చంద్రయ్య, నరేష్, కరుణాకర్, వంశీ, స్వీపర్లు శోభ, శారదలు పాల్గొన్నారు.

సాగునీరందించి రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



బునాదిగాని కాల్వ ద్వారా అనాజీపురం చెరువు నింపి నందనం చెరువులోకి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) నందనం గ్రామ శాఖ మహాసభకు వారు హాజరై మాట్లాడారు. షామీర్పేట నుండి వచ్చే నీటిని భూనాది గాని కాలువ ద్వారా భువనగిరి చెరువును నింపి లింకు కాలువ ద్వారా అనాజీపురం చెరువులోకి నీటిని నింపి నందనం చెరువులోకి సాగునీరు తీసుకురావడం వల్ల ఈ ప్రాంత రైతాంగం కరువుకు దూరం అవుతారని వారు అన్నారు. వీరితోపాటు మహాసభలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, సంఘం జిల్లా అధ్యక్షులు సిరిపంగి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదయ్య, కొల్లూరి సిద్దిరాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, ఆంధ్రయ్య కొల్లూరు శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలతో ఆటలాడొద్దు

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించి రామన్నపేట మండల ప్రజల జీవితాలతో ఆటలాడొద్దని, వారి బతుకులను నాశనం చేయొద్దని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్‌పీఆర్‌డీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైఫ్రోట్ ఏర్పాటు చేస్తామని, వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పి రైతుల దగ్గర 360 ఎకరాల భూమి కొనుగోలు చేశారన్నారు. తీరా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి తమ జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారని తెలుసుకొని రైతులు ఆగ్రహ ఆవేశాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే ఫ్లోరోసిస్, మూసి మురికితో ప్రజలు బాధపడుతూ ఉన్నారని, దానికి తోడు కాలుష్య కారకమైన సిమెంట్ ఫ్యాక్టరీ రావడం ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ రద్దుచేసి ఫ్యాక్టరీ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గిరకల్ లింగస్వామి, ఉపాధ్యక్షులు నాగు నరసింహ, కృష్ణ, పున్న శ్రీధర్, యాదగిరి, పరశురాములు పాల్గొన్నారు.

మండల మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రేపు (ఈ నెల 6న) పెద్దకందుకూరులో నిర్వహించనున్న యాదగిరిగుట్ట మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు కోరారు. శుక్రవారం, యాదగిరిగుట్టలో విలేకరులతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఎనిమిదవ మండల మహాసభ యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో ఈనెల 6న జరుగుతుందని గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించి రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన కర్తవ్యాలను ఈ మహాసభలో చర్చిస్తామని అన్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము అభివృద్ధి జరిగిన నేపథ్యంలో ఇక్కడ ప్రాంత ప్రజలు కూడా అభివృద్ధి చెందాలి కానీ ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధి జరగకుండా ఆలయ అభివృద్ధి జరిగితే ఏం ఉపయోగం లేదని అన్నారు. యాదగిరిగుట్ట మండలంలో సాగు తాగునీరు సమస్య ఉందని పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్టీ ఈనెల గ్రామ మండల మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో చౌటుప్పల్లో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర మహాసభలు, ఆల్ ఇండియా మహాసభలు నిర్వహించుకుని రానున్న రోజుల్లో పార్టీ తీసుకోవలసిన కర్తవ్యాలను చర్చిస్తారని అందుకే ఆదివారం అక్టోబర్ 6న యాదగిరిగుట్ట మండలం మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమి చేయవు !

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెద్దగా ఏమీ చేయవని, దేశానికి అన్నం పెట్టి రైతన్నకు కొంత సహకార మాత్రమే అందిస్తాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే సందర్భంలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం గమనార్హం. అనంతరం బీజేపీ మరొక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి కొండ సురేఖ, నాగర్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను మాట్లాడే సందర్భంలో అదుపుతప్పి బూతు పురాణం మాట్లాడారు. శుక్రవారం భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో చందుపట్ల బ్యాంకు ఆవరణలో రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు కసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప, ఉట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మాటూరి అనిల్, గౌడ్ నాగు వినోద్ కుమార్, చందుపట్ల బూతు అధ్యక్షులు కరుణాకర్ సాయి పాల్గొన్నారు.

మిరపలో సమగ్ర సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ కళాశాల విద్యార్థినుల సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామ రైతువేదికలో మిరపలో సమగ్ర సస్యరక్షణ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరువాక కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ మిరపలో సమగ్ర సస్యరక్షణ చర్యల పై అవగాహన కల్పించారు. నాటిన 15 మరియు 45 రోజులకు ఎకరాకు 8 కిలోల ఫిప్రోనిల్ గూళికలను తగినంత తేమ ఉన్నప్పుడు వేయాలన్నారు. అవసరాన్ని బట్టి ఎకరానికి 400 మి.లీ ఫిప్రోనిల్ లేదా 80 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ తో పిచికారీ చేయాలన్నారు. అనంతరం, ప్రస్తుతం వరి, ప్రత్తి పంటలో చేపట్టవలసిన సమగ్ర చీడ పీడల యాజమాన్యం గురించి వివరించారు. యాసంగిలో వేసుకోదగ్గ పంటలు వాటి వివరాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనాజీపురం గ్రామ వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు సాయిశ్రీ , హర్షిత, ఉషా రాణి, రుచిత మరియు సుప్రియ, గ్రామ అభ్యుదయ రైతులు- చంద్రయ్య, మల్లేష్, పాండు, మల్లేశం లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం ఎల్లగిరి క్రాస్‌రోడ్ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న ఓ కారు చిట్యాల నుండి ప్రయాణికులతో హైదరాబాద్ వైపు వెళుతున్న ఓ ఆటోను స్థానిక ఎల్లగిరి క్రాస్ రోడ్డు వద్ద వెనుకనుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ మట్టిపల్లి నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రయాణికురాలు బరాల లక్ష్మమ్మకు తీవ్ర గాయాలైనాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

కుల రహిత సమాజం కోసం యువత నడుం బిగించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక క్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏడు ఏండ్లు గడిచినా సమాజం లో కుల వివక్ష రూపాలు ఉండటం దురదృష్టం అని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,బి.యస్.పి నాయకులు అవిరెండి ప్రశాంత్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, జిట్ట యల్లేష్,లడే రాములు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ బీఈడీ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించిన బిఈడి సెమిస్టర్ ఫలితాలను రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, సి ఓ ఈ డా .ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కంట్రోలర్ డా లక్ష్మీ ప్రభలతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. నాలుగవ సెమిస్టర్ లో 92.6%, మూడవ సెమిస్టర్ లో 79.30%, రెండవ సెమిస్టర్ లో 84.96%, మొదటి సెమిస్టర్ లో 77.07% ఉత్తీర్ణత సాధించినట్లు సిఓఈ తెలిపారు. ఫలితాల యొక్క పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలియజేశారు

ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-డిండి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమర శిలా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలో గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని, ప్రజలను అంటిపెట్టుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించారని, కలిసి ఉండాల్సిన పేదల మధ్య మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతుల్లో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. హైదరాబాదులో హైడ్రా ,మూసి సుందరీకరణ పేరుతో పేదల గుడిసెలను తొలగించడం జరుగుతుందని వెంటనే ఆఖిల పక్షా రాజకీయ పార్టీలు .స్వచ్ఛంద సంస్థలు ప్రజాసంఘాలతో సమావేశం నిర్వహించి ప్రజాసంఘాల అభిప్రాయం మేరకు నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించిన తర్వాత, చర్యలు చేపట్టాలన్నారు. డిండి ప్రాజెక్ట్ కు డీపీఆర్ ను ఆమోదించి రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బుషిపాక నిరంజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య. డిండి గ్రామ శాఖ కార్యదర్శి బూషిపాక నిరంజన్. గ్రామ కమిటీ సభ్యులు ఎత్తం బాలయ్య, బూషిపాక వెంకటయ్య, చింతపల్లి వెంకటయ్య, బాలయ్య, నిరంజన్, రాములు, లక్ష్మయ్య, సైదమ్మ బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటినీ డిజిటల్ సర్వే చేయాలి

కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పైలెట్ పద్ధతిన నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని కవర్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం ప్రారంభమైన కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే 4వవార్డు కేసరాజు పల్లి హ్యాపీ హెూమ్స్, కేశరాజుపల్లిలో తనిఖీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీ లో నల్గొండ ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ఆధ్వర్యంలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కేశరాజు పల్లి లోని కుటుంబాలు, గృహాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు సర్వే చేసిన కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేస్ డేటా ఆధారంగా సర్వే నిర్వహించాలని, సర్వేలో ఎట్టి పరిస్థితులలో ఏ ఇంటిని వదిలిపెట్టకూడదని అలాగే ఏ కుటుంబాన్ని వదలరాదని అన్నారు. ఏరోజు డేటాను ఆ రోజే నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు తారు మారు కాకుండా చూసుకోవాలన్నారు. అలాగే కుటుంబాల వివరాల సేకరణ సందర్భంగా కొత్త కుటుంబాల నమోదు, ఎవరైనా వివాహమై వెళ్ళిపోయిన వారి తొలగింపు వంటివి ఎంట్రీ చేయాలన్నారు. ఏ రోజు పని ఆరోజే పూర్తికాలని ఎట్టి పరిస్థితులలో నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. సర్వే బృందంలో ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

సభ్యత్వ బీమా కార్యకర్తల కుటుంబాలకు అండ

- **మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట



బి.ఆర్.యస్ పార్టీ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తోందని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ సభ్యత్వ బీమా, సి.యం.ఆర్.ఎఫ్ చెక్కులు, ఎల్.ఓ.సి లను పలు కుటుంబాలకు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటున్న ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని పేర్కొన్నారు. కేసీఆర్, బి.ఆర్.యస్ పుట్టిందే తెలంగాణ కోసం అన్నారు." కసిఆర్ ది నిర్మాణాత్మక ఆలోచన అని కాంగ్రెస్ పార్టీది మాత్రం కూలగొట్టే అరాచక పాలన అని విమర్శించారు.ఇల్లు ఇస్తారని నమ్మి ఓట్లేస్తే.. ఉన్న ఇల్లు కూలగొట్టే పరిస్థితి నెలకొందన్నారు.రైతు భరోసా లేదని ఉన్న రైతుబంధు ఇస్తలేరని అభివృద్ధి చేత కాకనే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.హామీలను గాలికి వదిలేసి అభివృద్ధిని ఆటకెక్కించారని ఆరోపించారు. ప్రజల సమస్యలు పట్టకపోగా వాళ్లేనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అభివృద్ధి చేసిందెవరో ఆగం చేస్తున్నదెవ్వరో ప్రజలంతా గమనిస్తున్నరని పేర్కొన్నారు. హంస పాలన నీళ్లను వేరు చేసినట్లు ప్రజలే మంచిచెడు నిర్ణయిస్తారని చెప్పారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

హుజుర్‌నగర్ నియోజకవర్గంలోబీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీమంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో హుజూర్ నగర్ కు చెందిన పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ యల్. నాగార్జున లు మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.వివిధ సోషల్ మీడియా మధ్యమాల్లో ప్రచారం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు. పార్టీ నాయకత్వం సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇవ్వ లేక డై వర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తుందన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం పట్టని పాలకులు ప్రజల్ని ఏలుతున్నారని విమర్శించారు.

బతుకమ్మ ఆడియో సీడీని రిలీజ్ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని,ప్రకృతిని పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ సొంతమని స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి సారథ్యంలో రూపొందించిన బతుకమ్మ ఆడియో సిడిని శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ పాటను రూపొందించిన ఝాన్సీ రెడ్డిని అమే బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, నాయకులు సుంకరి జనార్ధన్, బొంకూరి నాగయ్య,వివిధ గ్రామాలనుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-చిట్యాల

ఎర్రజెండా రాజ్యం తోనే పేదల జీవితాల్లో వెలుగులు ఉంటాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు.ప్రపంచ దేశాల్లో ఎర్ర జెండా రెపరెపలాడుతుందని, ఎర్ర జెండా ఎక్కడ అనేవాళ్ళకు శ్రీలంక ప్రజల తీర్పు నిదర్శనమన్నారు. దోపిడీ, దౌర్జన్యాలు ఉన్నంత కాలం పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా విరజిల్లుతుందని చెప్పారు. మండల కార్యదర్శి అరూరి శ్రీను మాట్లాడుతూ గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు ఐనా పనులు చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగా పంతంగి నర్సింహా చారి, చిట్టిపోలు జనమే జయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు పార్టీ జెండాను మాజీ సర్పంచ్ కక్కరేణి నర్సింహా ఆవిష్కరించారు. కొసనపు లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ కక్కరేణి నర్సింహా, పంతంగి నర్సింహా చారి,నాయకులు ఆవుల ముత్యాలు, కత్తుల యాదయ్య, చిట్టిపోలు జనమే జయ, ఆవుల యాదగిరి, మారయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడల్లో మంగళపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. వెంకటేశ్వర్లు, ఎం. అనిల్, కే. సాయికుమార్, పి. లోకేష్, కే. సంజయ్ లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికై ఆ క్రీడలలో పాల్గొన్నారని మండల నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర వీరారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ చైతన్యకుమార్ తెలిపారు. ఈనెల 1న యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రం లోని హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్ల ఎంపికలో పాల్గొనీ ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 17 విభాగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ నెల 3 నుండి 5 వరకు నారాయణపేట జిల్లా కోస్గి లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ లో పాల్గొన్నారని తెలిపారు . రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లెగిశెట్టి సత్యనారాయణ ,అనిల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సౌజాత , కృష్ణవేణి, రాజేందర్, దామోదర్ విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నేటి యువత ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవడం వలన వారి కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాగర్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహ బ్యాటరీ షాప్ ను ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యువత కూడా వృధాగా వృధాగా ఉండకుండా వారికి తోచినటువంటి ఏదో ఒక స్వయం పని ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉటుకూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, పెద్ది శెట్టి సుధాకర్, మాజీ సర్పంచులు భీమ్ సింగ్ నాయక్, రాములు నాయక్, రాము నాయక్, బంజారా సంఘం మండల అధ్యక్షులు లాలూ నాయక్, మాజీ ఎంపీటీసీలు జగన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్, నిర్వాహకులు నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

- **బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్**

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అప్రజాస్వామికం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడారు. గతంలో శంకర్ నేడు చిలుక ప్రవీణ్ జర్నలిస్టుల దాడులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల హస్తం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై జర్నలిస్టులు ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పు అని దుయ్యబట్టారు.ప్రజా సమస్యలను వెలికితీయటమే జర్నలిస్టుల పని అని,ఇక అది కూడా జరగనీయకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు గుండా రాజకీయాలు చేస్తూ జర్నలిస్టులపై దాడులు చేయించి భయభ్రాంతులకు గురి చేస్తూ పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జర్నలిస్టులపై జరుగుతున్న సంఘటనలపై చర్యలు తీసుకోని మరల పునరావృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాలు అరికట్టినప్పుడే బంగారు భవిష్యత్తు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నేటి సమాజంలో ఆడపిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే బాల్య వివాహాలు అరికట్టినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ శోభారాణి అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఆడపిల్లల పెళ్లి చేసినట్లయితే అనారోగ్య పాలవుతారని, చిన్నతనంలోనే తల్లిగా మారితే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తి జీవితం అంధకారం అవుతుందని ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే చట్ట ప్రకారం పెళ్లి చేసుకోవడం ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం శిక్షింపబడతారని అన్నారు. నల్లగొండ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్ రమణి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న వివిధ సంఘాల వారు బాల్య వివాహాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ సోషల్ వర్కర్ కవిత చిన్న రాయుడు ఝాన్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జై కొండల్ రెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-తుంగతుర్తి



నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నియోజకవర్గం ప్రగతి పదంలో ముందు ఉంటుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ శివారులో 365 జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎక్కడా కూడా ఇండస్ట్రియల్ హబ్ లేకపోవడంతో మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.పరిశ్రమల ఏర్పాటుతో మండల ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యం, రహదారుల ఏర్పాటు, తదితర సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.అనుకున్న విధంగా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసిన పక్షంలో ఈ ప్రాంతం ఊహించని విధంగా అభివృద్ధి చెందడంతోపాటు ఇక్కడి భూముల ధరలు సైతం పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎంతోమంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎం.డేవిడ్‌కుమార్, కుంట్ల ధర్మార్జున్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ కాంప్లెక్స్ లీక్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని మాజీ బ్యాంకు ఉద్యోగి నీలా శ్రీనివాస్ ప్రారంభించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఉద్యమ సమయంలో ఏ చెట్టు కింద ఉండి పిలుపునిచ్చినా ఉద్యమకారులంతా ఒక్కటై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. చత్తీస్ ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్తో పాటు ఉచిత కార్పోరేట్ వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె.యూసుఫ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరి శైలేందర్, జిల్లా అధ్యక్షులు కొండేటి సుధాకర్, జిల్లా కార్యదర్శి అమ్మనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.సయ్యద్, జిల్లా కోశాధికారి కట్టోజు గోపి, తెలంగాణ ఉద్యమకారులు జగిని దయానంద్, కుసుమ సిద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



నల్లగొండ జిల్లాలోనే అభివృద్ధి చెందిన మిర్యాలగూడలో ప్రభుత్వం క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రపంచంలోనే ఎక్కువ బియ్యం మిల్లులు ఉన్నాయని, అదేవిధంగా సున్నపురాయి పరిశ్రమలతో పాటు యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్‌ప్లాంట్ కూడా ప్రారంభమవుతున్నందున ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశాల ఉన్నాయన్నారు. తినే ఆహారం కల్తీ అవుతుండడంతో ప్రజలు క్యాన్సర్‌బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి అత్యాధునిక వైద్యం చేయించుకోలేని దీన స్థితిలో పేద ప్రజలు మృతిచెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. సమావేశంలో పూసపాటి గోపి, దారం లింగరాజు, జానీ, ఇంద్రపల్లి మహేష్ ఉన్నారు.

పర్యావరణహితంగా పండగలు జరుపుకుందాం

నవతెలంగాణ-నకిరేకల్

పర్యావరణహితంగా పండగలు జరుపుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి కోరారు. గురువారం రాత్రి పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో దుర్గాదేవి మండపం వద్ద పర్యావరణంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ "ఆడపిల్లను పుట్టనిద్దాం! బతకనిద్దాం!! చదవనిద్దాం!!! ఎదగనిద్దాం!!!!" అనే నినాదంతో సమాజంలో స్త్రీలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. ఆడవారందరూ ఒకచోట చేరి స్వేచ్ఛగా ఆడుకునే బతుకమ్మ సంబరాల ద్వారా స్త్రీ గౌరవానికి, స్వేచ్ఛకు అవకాశాలు ఉండేలా ప్రభుత్వ విధానాలు, చట్టాలు ఉండాలన్నారు.సహజ రంగుల పూలతో బతుకమ్మను పేర్చే వారిని ప్రోత్సహించుటకు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పర్యావరణ పరిరక్షణ వేదిక ప్రశంసా పత్రాలను కూడా సద్దుల బతుకమ్మ రోజున అందజేస్తున్నామని జె వి వి జిల్లా ఉపాధ్యక్షురాలు కోకిల, జిల్లా కార్యదర్శులు భద్రయ్య, నగేష్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలోని ఎస్సార్ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం పద్మావతి గార్డెన్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత తిరునగరి శ్రీనివాస్, ఎస్సై రజినీకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు పునాది ఇంటర్మీడియట్ అని, ఇంటర్మీడియట్ స్థాయిలో జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలో మొట్టమొదటిసారిగా స్థాపించబడిన ఏకైక ప్రైవేట్ కళాశాల ఎస్ఆర్ కళాశాల అని, కళాశాల స్థాపించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందనిన్నారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం కమటం అనురాధ, ఆంజనేయులు, ఆలేటి సత్యనారాయణ, దూడల వెంకటేష్ ,లింగారెడ్డి, సింగం అనిల్ కుమార్, అలివేలు, సిద్ధిరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలోని భారత్‌నగర్‌కీ చెందిన కుండే బీరుమల్లయ్య, గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, కుటుంబానికి భరత మాత యూత్ తరుపున ప్రగాఢ సానుభూతి వక్తం చేసి, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగా సంతోష్, నవీన్, హరినాథ్, వెంకటేష్, వెంకటేష్, ఉదయ్, జెలందర్, చందు, పురుషోత్తం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా, ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ కనకదుర్గాదేవి,శ్రీ గాయత్రీ దేవిగా అవతరించారు. వారిని నూతన వస్త్రాలతో, నిమ్మకాయలతో, పలు రకాల పూలతో అలంకరించారు. ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చీరను బహుకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి నీలం పద్మ, కౌన్సిలర్ సమంత రెడ్డి, గుడి కోశాధికారి భేతి రాములు, భక్తులు ఐల లత, పాము అనిత,రేణుక లతా, శ్రీనివాస్ ,శేఖర్ భక్తులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్: ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలోని పలువురి రైతుల పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు శాలిని, శివ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భనలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయకుండా, ప్లాంటామైసిన్ 0.4గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా మాత్రమే వాడుకోవాలని సూచించారు. ఆకునల్లి, కంకినల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ 1.0 మి.లీ. లేదా ప్రొఫినోఫాస్ 2 మీ.లీ లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని, కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్భనలో ఏఈఓలు శాలిని,శివకుమార్ రైతు సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూరు : బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కత్తుల కాన్షీరామ్ నియమితులయ్యారు. గురువారం నల్లగొండలో నిర్వహించిన ఆ పార్టీ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో కాన్షీరామ్ ను ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల పక్షాన నిలిచి పోరాటం చేసే బీఎస్పీని జిల్లాలో బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

నల్గొండ కలెక్టరేట్ : ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా భూక్య మాన్య నాయక్ బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా సిపిఓగా విధులు నిర్వర్తిస్తూ బదిలీలలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా నల్లగొండకు వచ్చారు. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఓగా 2021 నుండి 23 వరకు బాధ్యతలు కూడా నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14 నుండి మార్చి 17 వరకు నల్లగొండ సీపీఓగా బాధ్యతలు నిర్వర్తించి యాదాద్రి భువనగిరి సిపిఓ గా వెళ్లి తిరిగి నల్లగొండకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వచ్చారు. కాగా మాన్యా నాయక్ సూర్యపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన వ్యక్తి.

మద్దిరాల: టీజెఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది బాషబోయిన వేణురాజ్‌ని నియామకం జరిగినట్లు టీజెఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పౌరులకి చట్టాలపై అవగాహన కల్పిస్తూ పేదలకు న్యాయం దక్కేలా పనిచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రో కోదండరాం గారికి కృతజ్ఞతలు తెలిపారు.

లైంగిక వేధింపులు..
డీఎంహెచ్‌ఓకు మూడేండ్ల కఠిన కారాగార శిక్ష

నవతెలంగాణ-భువనగిరి

అధికార హోదాను అడ్డుపెట్టుకొని లైంగిక వేధింపులకు పాల్పడిన డీఎంహెచ్‌ఓను దోషిగా తేల్చిన కోర్టు మూడేండ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.3వేల జరిమానా విధించింది. వివరాల్లోకెళితే.. భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడు డీఎంహెచ్‌ఓ డాక్టర్ దురిశెట్టి కాళిదాసాచారి తన సహోద్యోగులైన ఇద్దరు (ఎస్టీ, బీసీ) మహిళా డాక్టర్లపై తన అధికార హెూదాను అడ్డుపెట్టుకుని లైంగికంగా వేధించాడంటూ నమోదైన కేసును విచారించిన నల్గొండ ఎస్సీ ఎస్టీ కోర్టు శుక్రవారం ఆయనను దోషిగా నిర్ధారించింది. అతనికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటూ రూ.3 వేల జరిమానా విధించింది.

ఆలేరులో వెస్టేజ్ స్టోర్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం వెస్టేజ్ స్టోర్ బహదూర్పేట్ రోడ్‌లో శుక్రవారం ప్రారంభించారు. వెస్టేజ్ మార్కెటింగ్ బృందం సభ్యులు, షాప్ నిర్వాహకులు కంటం శ్రీనివాస్‌కు పూలబోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ బాధ్యులు మాట్లాడుతూ వేస్టేజ్ మార్కెటింగ్‌లో 450 రకాల ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఆలేరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎంసీఎం నెంబర్, డియుడిసి, తంగేళ్ళపల్లి శ్రీనివాస్, డిసిడి పారెల్లి మల్లేష్, గ్రౌండ్ డైరెక్టర్ మధుగౌడ్, అమృతం పాల్గొన్నారు.

జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- వచ్చే వారంలో కేంద్రాలను ప్రారంభించాలి
- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను వచ్చే వారంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, అగ్రికల్చర్, పోలీస్, పౌర శాఖ అధికారులు హాజరుకాగా వీడియో కాన్ఫరెన్స్ వివరాలను తహసిల్దార్ హరిబాబు వివరించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసున్నట్లు ఇందులో 175 ఐకేపీ కేంద్రాలు 151 పీఏసీఎస్ కేంద్రాలు 19 రైతు సహకారంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఒకటి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం మరొకటి సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రం ఉంటుందని చెప్పినట్టు తెలిపారు .గ్రేడ్ వన్ ధాన్యానికి 2రూ.320 రూపాయలు, సాధారణ రకంధాన్యానికి రూ.2300తో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. వచ్చేవారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆ కేంద్రాల వద్ద మంచినీరు నీడ ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు అన్ని కేంద్రాల వద్ద గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కేంద్రంలో 30 టార్పిలిన్లు, వేయింగ్ మిషన్లు, అందుబాటులో ఉంచుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి ధాన్యం రాకుండా రాష్ట్ర జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రతి రైతు తప్పనిసరిగా పాస్బుక్ ఆధార్ కార్డు ఖాతా నెంబరు ఇవ్వాలని సూచించారు కొనుగోలు కేంద్రాలపై గ్రామ స్థాయిలో కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించినట్టు చెప్పారు కొనుగోలు కేంద్రాలను సబ్ కలెక్టర్, ఎంపీడీవోలు తాసిల్దారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వచ్చిన ధాన్యాన్ని ఏరోజుకారోజు ధాన్యం ఎగుమతి చేసుకునేలా మిల్లర్లు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజా శేఖర్ రాజు, డివిజనల్ వ్యవసాయ అధికారి దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏ ఈ వరలక్ష్మి, సిఐలు వీరబాబు నాగార్జున, కరుణాకర్, ఎస్ఐలు లోకేష్ కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయడంలో బీజేపీ విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆమె పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, దీనివల్ల ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలు చేయటానికి విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రోజు రోజుకి వంట నూనెలు పప్పు ధాన్యాలు ఇతర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. పండుగలకు పేద ప్రజలు పస్తులు ఉండే పరిస్థితి దాపురించిందని అన్నారు. అందుకే అధిక ధరలను అదుపు చేయలేని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేటందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకర్యక్రమములో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ చిన్న వెంకులు మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు మండల నాయకులు కుకుట్ల శోభన్ బాబు లింగంపల్లి వెంకన్న ధనరాజు చింతమల్ల బిక్షం పిచ్చియ కోటేష్ మద్రి సోమయ్య పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

కోదాడ: వినియోగదారులకు రుచికరమైన ఆహార పదార్థాలను విక్రయించి వారి మన్ననలు పొందాలని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణానికి సమీపంలోని అశోక్ నగర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఫ్యామిలీ దాబా రెస్టారెంట్, ప్లే జోన్ ను వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, దాబా నిర్వాహకులు వాకా ప్రసన్న కుమార్ రెడ్డిలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా క్రీడాకారులకు అధునాతన సౌకర్యంతో క్రికెట్ ఆడేందుకు ప్లే జోన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి,సామినేని రమేష్.నాగిరెడ్డి, కృష్ణ, కుక్కడపు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో స్వీపర్, స్కావేంజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ కళారాణి, ఎస్ఓ నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు ఏడో తరగతి పాస్ అయ్యి ఉండాలని, వయస్సు 18 నుంచి 45 ఏళ్ల వరకు ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 7 న దరఖాస్తులకు చివరి తేదీఅని తెలిపారు. దరఖాస్తు ఫారం తో పాటు రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు ఎస్ఓ నాగలక్ష్మికి అందజేయాలని పేర్కొన్నారు.

పాలకీడు: సీఎం సహాయనిధి పేదలకు వరమని మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ అన్నారు. హుజూర్ నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, రాఘవపురం గ్రామానికి చెందిన శ్రీరాముల జానకి రాములుకు, ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కును, నేరేడుచర్ల మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మితో కలిసి శుక్రవారం లబ్ధిదారునికి రూ.60వేల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని అప్పు అయిందని బాధపడవద్దని అన్నారు. మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు. ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిగ సైదులు. పిఎసిఎస్ డైరెక్టర్ కొనతం అప్పిరెడ్డి. పిడమర్తి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: హైదరాబాద్‌లోని నాగోల్ శుభం గారెన్స్ లో శనివారం నిర్వహించనున్న మూసి పరివాహక ప్రాంత రైతుల సదస్సును విజయవంతం చేయాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కోరారు. వెలిమినేడు గ్రామ శివారులో మూసీ కాల్వల ద్వారా ప్రవహిస్తున్న పిల్లాయిపల్లి కాల్వలోని మురికి నీటి ప్రవాహంను శుక్రవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి కాల్వలో ప్రవహిస్తున్న కాలుష్య కారక నీటిని తొలగించి మూసీ కాల్వల శుద్ధీకరణకు మూసి పరివాహక రైతులు, ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిశాటి మాదవరెడ్డి, వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు అంతటి నర్సింహ్మగౌడ్, తెలుసూరి సైదులు, రాచమల్ల జానయ్య, శివ పాల్గొన్నారు.



చౌటుప్పల్: మున్సిపల్ కేంద్రంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అలంకరించిన దుర్గామాతకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆ సంఘం నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, మంచికంటి భాస్కర్‌గుప్త, సోమవరపు సత్తయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, దాచేపల్లి శ్రీనివాస్, బొబ్బిళ్ల మురళి, నాంపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, ఉప్పల కృష్ణ, కామిశెట్టి వెంకటేశం పాల్గొన్నారు.

పవర్లూమ్ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

- 20 నుండి నిరవధిక సమ్మె
- పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- క్లాక్ టవర్



యజమానులకు, అధికారులకు సమ్మె నోటీస్. పెరుగుతున్న ధరలకనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని లేనియెడల ఈనెల 20 తరువాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర గంజి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం పనిగంటలు బోనస్ ప్రమాదాల కు నష్టపరిహారం తదితర 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా పార్లమెంటులో ఆమోదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికుల కూలిరేట్లు పెరుగుతున్న ధరలకనుగుణంగా పెంచాల్సిన అవసరముందన్నారు. అగ్రిమెంట్ గడవు 2024 మార్చి 31 తో ముగిసినప్పటికీ యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పలుమార్లు నోటీసు ఇచ్చి తప్పని పరిస్థితుల్లో ఈ నెల 20 తర్వాత ఏ రోజు నుండైనా సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మనగర్ ఇండస్ట్రియల్ చర్లపల్లి ఏరియాలో అధ్యక్షులు గంజి నాగరాజు పెండెం బుచ్చి రాములు, చిట్టిపోలు వెంకటేశం కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య దేవులపల్లి గిరిబాబు రమేష్ నిమ్మనకోటి సైదులు, ఎస్కే జానీ బిక్షపతి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నెల్లికల్ రానున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

- ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



నేడు మండలంలోని నెల్లికల్ గ్రామానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి లో సంస్కరణల కోసం పైలెట్ ప్రాజెక్టును తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టింది. రైతులు కాస్తు, కబ్జాలో ఉన్న భూములను సర్వే చేయించి, ఇప్పటికే లబ్ధిదారులను గుర్తించింది. అర్హులైన రైతులకు పట్టాలందించడం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా శనివారం ఆయన నెల్లికల్ గ్రామాన్ని సందర్శించి అక్కడి రైతులతో నేరుగా ముఖాముఖి చర్చించనున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం నాగార్జునసాగర్ విజయ్ విహార్‌లో సంబంధిత శాఖల అధికారులతో పైలట్ ప్రాజెక్టు పై సమీక్ష నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొనే కార్యక్రమానికి సభాస్థలిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం పరిశీలించారు. ఈ ప్రాంత రైతులు మంత్రి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలు, అభిప్రాయాలను తెలుపవలసిందిగా సూచించారు.

12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-కేతపల్లి



మండలంలోని వివిధ గ్రామాలలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు చెప్పారు. ఈ వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఆదేశాల మేరకు వానాకాలం 2024 ధాన్యం కొనుగోలుకు సంబంధించి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వానాకాలం కేథేపల్లి మండలం లో ఐకెపి, పిఎసిఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా సుమారు 4,40000 క్వింటాలు దొడ్డు ధాన్యం ,50,000 క్వింటాలు సన్న ధాన్యం, గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు 2320 రూ. ఎం.ఎస్.పి తో కొనుటకు ఏర్పాట్లు చేయటం జరుగుతున్నదని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500రూ.. బోనస్ ఇవ్వటం జరుగుతున్నది అని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, మండల పంచాయతీ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్ రావు , పిఎసిఎస్ సీఈవో నర్సయ్య ఏపీఎం యాదమ్మ ఏఈఓలు నాగరాజు ,బాలాజు, మరియు ఇతర ఐకేపీ, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని భక్తాలపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 89.40 డాలర్ల నుంచి 73.59 డాలర్లకు పడిపోయిందని అంటే దాదాపు 18శాతం మేర తగ్గిందని అన్నారు. కానీ మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు, చమురు ఉత్పత్తి కంపెనీలు దేశీయ రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేదని అన్నారు. ఈ మహాసభ నెమ్మాది అడిమయ్య అధ్యక్షతన నిర్వహించగా.. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, గ్రామశాఖ కార్యదర్శి నెమ్మది పేరయ్య, ఇరుగు రమేష్, సైదులు, సోమయ్య, నవీన్, గోపయ్య, శ్రీరాములు, రాములమ్మ భిక్షం, సౌభాగ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని మార్యాల గ్రామంలో సీపీఐ(ఎం) శాఖా మహాసభ దేశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా.. ఈ సమావేశానికి ర్యాకల శ్రీశైలం హాజరై మాట్లాడారు. నూతన రేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని, ఎన్నికలలో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ మహాసభలో గ్రామ నుతనా కార్యదర్శిగా ముద్దం మధుసూదన్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యారారం వెంకటేష్, నల్లగొండ వెంకటేష్ ,దేవేందర్ రెడ్డి, ప్యారారం నరసింహ, లక్ష్మి, బండ కొమురయ్య, దొడ్డి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం)

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



ప్రజా పోరాటాల రథసారథి సీపీఎం అని భవిష్యత్తులో రానున్న కాలమంతా కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని అంజలిపురం గ్రామంలో కొప్పుల నాగమ్మ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు సీపీఎంలో చేరారు. వారికి ఆయన సీపీఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలోని సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై అనేకమంది సీపీఐ(ఎం)లో చేరడం సంతోషదాయకం అన్నారు. హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుచేయాలని అన్నారు. భవిష్యత్తుఓ మండల వ్యాప్తంగా సీపీఎం పార్టీ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో అంజలిపురం గ్రామానికి చెందిన కొప్పుల నాగమ్మ, శ్రీరాములు, శ్రీను, కొల్లగాని బిక్షం, మొగిలి ఎంకన్న, పట్టేటి భాగ్యమ్మ బుచ్చయ్య లక్ష్మణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యులు షేక్ ఖాసీం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మద్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నైట్ వాచ్ మెన్ గా పనిచేస్తున్నటువంటి శంకర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి వాచ్ మెన్ శంకర్ కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు,ఎం అభిలాష్,ఎస్.ఆంజనేయులు,కొండల్ పాల్గొన్నారు.

నిత్యావసరాల వస్తువుల ధరలపై నియంత్రణేది.?

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు ధరలు పై పైకి వెళితే ధరలు పెరుగుదలపై నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమధ్య భారీ వర్షాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇది అదునుగా భావించి మధ్య దళారులు, వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టించి నిత్యవసర సర్కులైన బియ్యం, కందిపప్పు, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, పెసరపప్పు, నూనె, అల్లం, కూరగాయలు, తదితర వస్తువులను గోడౌన్‌లో తరలించి కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ. సివిల్ సప్లై, పౌరసరఫరా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నందున చౌక దుకాణాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని వారు ప్రభుత్వాలను కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంద్యాల రాంరెడ్డి, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, పెన్నా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


'రైతు భరోసా విడుదల చేయాలి'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ.రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అందరికీ చేయాలని, రైతులకు రైతు భరోసా తక్షణమే ఇయ్యాలని, పెన్షన్ వృద్ధులకు రూ. నాలుగు వేలు, వికలాంగులకు రూ. ఆరు వేలు ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి సామాన్యుల సొంతింటి కల వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పేద రైతులు వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ప్రభుత్వాల స్పందించి నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల



కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అరబండి భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కులం నిర్మూలన, లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు.దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు, దౌర్జన్యాలు, కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరంతరం కేవీపీఎస్ పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య ఎడ్ల సైదులు నీలా రామ్మూర్తి డి జానకి రాములు రాము శ్రీను గుర్రం. యేసు తదితరులు పాల్గొన్నారు.